



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
సోమవారం 10 నవంబర్ 2025

## ఫంక్షన్ హాల్ నిర్మాణాలపై
# నిబంధనల అతిక్రమణ

**మల్కాపూర్ హైవే పరిధిలో అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?**
**ఫైర్ భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా?**
**ఫైరింగ్ వెహికల్‌కే మార్గం లేదు**
**అనుమతులు అసలున్నాయా?**
**గ్రామపంచాయతీ ఫీజులపై సందేహాలు**
**పార్కింగ్ లేక ఇబ్బందులు హైవేపై ట్రాఫిక్ జామ్‌లు**
**నిర్మాణ దశలోనే నిబంధనల ఉల్లంఘనలు**
**ప్రజలకు అసౌకర్యం**
**అన్ని ఫంక్షన్ హాల్స్‌పై సమగ్ర తనిఖీ చేయాలన్న ప్రజల డిమాండ్**



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ నేషనల్ హైవే పక్కన ఇప్పటికే నలుగైదు ఫంక్షన్ హాల్స్ కార్యకలాపాలు సాగిస్తున్నాయి. వీటికి తోడు కొత్త ఫంక్షన్ హాల్స్ కూడా నిర్మాణ దశలో ఉండగా, ముఖ్యంగా నిర్మాణ అనుమతులు, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు, పార్కింగ్ ప్రదేశం, గ్రామపంచాయతీ చెల్లింపులు వంటి అంశాలపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫంక్షన్ హాల్ చుట్టూ ఏదైనా ప్రమాదం సంభవించినా ఫైరింగ్ వెహికల్ తిరిగే స్థలం లేకపోవటం, ఫైర్ సేఫ్టీ బాక్స్‌లు సరిగ్గా ఏర్పాటు చేయకపోవడం, తగిన ఎమర్జెన్సీ ఎగ్జిట్ మార్గాలు లేకపోవడం వంటి సమస్యలు ప్రజల్లో ఆందోళన రేపుతున్నాయి. నేషనల్ హైవేపై ఫంక్షన్ నిర్వహించినప్పుడు వాహనాలు రోడ్డు మీదే

మిగతా 2 లో..

# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

## షేక్ పేట్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించినా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

హైదరాబాద్ పట్టణంలోనీ జిహెచ్ఎంసి పరిధిలోని జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బాగంగా నేటితో ముగియనున్న ఎన్నికల ప్రచారం ఆదివారం చివరి రోజు కావున కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఉదయం నుండి విస్తృతంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి ప్రచారం చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ప్రచారంలో వారితో పాటు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజ్,

మిగతా 2 లో..

# జగ్గారెడ్డి చెప్పిన గంజి - బెంజి కథ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలో పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షిస్తున్న సమయంలో తనతో ఉన్నవారితో ముచ్చటిస్తూ ఒకప్పుడు గంజి తాగి బతికినవాళ్లు ఆ తర్వాత బెంజ్ కారులో తిరుగుతూ తాము ఒకప్పుడు గంజి తాగి బతికామనే విషయాన్ని మర్చిపోతున్నారు అని అన్నారు. ఇదే ఇప్పుడు దేశం లో , రాష్ట్రం లో ఉన్న సమస్యనేను గంజి తాగి బతికినవాడినే ఇప్పుడు నేను బెంజ్ ఎక్కగలిగినా నాకు అది ఇష్టం ఉండదు నేను బెంజ్ కు కనెక్ట్ కాను గంజి కే కనెక్ట్ అవుతా అని జగ్గారెడ్డి అన్నారు.



# ఫంక్షన్ హాల్ నిర్మాణాలపై నిబంధనల అతిక్రమణ

(మొదటి పేజీ తరువాయి..)
నిలిపివేయడంతో ట్రాఫిక్ అంతరాయం సాధారణమైపోయింది. కొన్నింటిలో పార్కింగ్ స్థలం లేకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయి. అనుమతులు ఇచ్చిన అధికారులు నిర్మాణాలపై పర్యవేక్షణ చేయకపోవడంతో, "చేతులు దులుపుకుంటున్నారా?" అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీకి చెల్లించాల్సిన ఫీజులు పూర్తిగా చెల్లిస్తున్నారా లేదా? అనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. ప్రజలు స్పష్టంగా కోరుతున్నది ఒక్కటే ౧ అన్ని ఫంక్షన్ హాల్స్‌పై సంబంధిత శాఖ అధికారులు సమగ్ర తనిఖీలు చేయాలి. ఏవి అనుమతులతో నడుస్తున్నాయి? ఏవి అనుమతుల్లేకుండా కొనసాగుతున్నాయి? నిర్మాణ దశలో ఉన్నవైతే నిబంధనల ప్రకారం పూర్తి చేస్తున్నారా? అన్న దానిపై క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు పిర్యాదు వచ్చినప్పుడే స్పందించకుండా, ముందస్తు చర్యలు తీసుకుంటేనే సమస్యలు తగ్గుతాయని ప్రజల అభిప్రాయం. రవాణా అంతరాయం లేకుండా, ప్రజలకు ఇబ్బంది లేకుండా, ప్రభుత్వం ఆదాయం పొందే విధంగా నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

(మొదటి పేజీ తరువాయి..)
మెట్టు సాయి కుమార్ ఫిషరీస్ ఛైర్మెన్, విఠల్ రెడ్డి, నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ మాజీ రైతు సాధన సమితి నియోజకవర్గ అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్ శ్రీకాంత్ రెడ్డి న్యాయవాది సంగన్న మాజీ ఎంపిటిసి పండరెడ్డి జ్ఞానేశ్వర్ మాజీ ఎంపిటిసి సిద్ధారెడ్డి తాహెర్ అలీ సుబుర్, మాజీ కౌన్సిలర్ మజీద్ తుకారం వల్ల ప్రకాష్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పాల్గొనడం జరిగింది





# ఇంటరాక్షన్ పేరుతో సీనియర్ల వికృత చేష్టలు..

## జూనియర్లతో ఏం చేయించారంటే?

కాలేజ్‌లలో ర్యాగింగ్ అనేది కామన్.. అవి చిన్న చిన్నగా ఆట పట్టించడం వరకు ఓకే.. కానీ అది హద్దులు మీరితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుంది.




తాజాగా రాష్ట్రంలోని ఒక కాలేజ్ క్యాంపస్‌లోనూ ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. కాలేజ్‌లోని సినియర్ విద్యార్థులు కొత్తగా వచ్చి విద్యార్థులను ఇంటరాక్షన్ పేరుతో ర్యాగింగ్ చేశారు. వారితో వికృత చేష్టలకు దిగారు. అందుకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైలర్‌గా మారాయి. దీంతో ఇప్పుడు ఇది రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

కాలేజ్‌లో కొత్తగా చేరిన జూనియర్ విద్యార్థులను అమ్మాయి లాగా తయారు చేసి.. డాన్స్ చేయించి.. సీనియర్ విద్యార్థులు వికృత చేష్టలకు పాల్పడిన ఘటన జగిత్యాల జిల్లాలో వెలుగు చూసింది. జూనియర్ విద్యార్థులను నెల మీద బొర్లింస్తూ వారిని సీనియర్లు ర్యాగింగ్ చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో "ఇంటరాక్షన్" పేరుతో సీనియర్ విద్యార్థులు జూనియర్లను మానసికంగా వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. రెండు రోజుల క్రితం ఈ సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ల ఒత్తిడి, బెదిరింపులతో జూనియర్ విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు.

ఈ వేధింపుల పై తల్లిదండ్రులు తీవ్రంగా స్పందించారు. కాలేజ్‌లో యాంటీ ర్యాగింగ్, ఉమెన్ ప్రొటెక్షన్ కమిటీలు పేరుకే ఉన్నాయని, అవగాహన చర్యలు కనిపించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు, యాజమాన్యం కలిసి నిఘా కెమెరాలు, భద్రతా వ్యవస్థను సమీక్షించాలని కోరుతున్నారు. ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి" అంటున్నారు. విద్యార్థులు కూడా పరిస్థితిని అర్థం చేసుకొని తేలికగా తీసుకోకుండా ఇప్పటికైనా ఆగాలని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

కాలేజ్‌లో యాంటీ ర్యాగింగ్, ఉమెన్ ప్రొటెక్షన్ కమిటీలు చట్టపరంగా విద్యార్థులకు అవగాహన కల్పించి బాధ్యత వహించాలని పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయాన్ని జూనియర్ విద్యార్థులు.. చెప్పడానికి భయపడడంతో నేరుగా కళాశాల ప్రిన్సిపాల్ స్పందించారు. ఘటనపై విచారణ జరుపుతున్నట్టు తెలిపారు.

# భారత్ పాన్ మహల్ పాన్ షాప్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చింతా సాయినాథ్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట్ మండలం కంభాలపల్లి గ్రామ శివారులో భారత్ పెట్రోల్ బంక్ ముందు అదే గ్రామానికి చెందిన యువకులు ఆసీఫ్ మరియు ఆరీఫ్ అన్నదమ్ములు పాన్ షాప్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతా సాయినాథ్ విచ్చేసి ప్రారంభించారు.వారిని చింత సాయినాథ్ అభినందించి వ్యాపారం దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు పెద్దగొల్ల అంజనేయిలు ప్రధాన కార్యదర్శి ఆరీఫోద్దీన్ కంభాలపల్లి తాజా మాజీ సర్పంచ్ శ్రీహరి ఉపసర్పంచులు సుభాష్ జానిమియా వార్డ్ మెంబర్లు , షఫీ, మాజీ ఎస్ యం సి ఛైర్మెన్ శేఖర్, నాయకులు శ్రీశైలం, వీరయ్య, జంగయ్య, జలీల్, మహేష్, యాదయ్య, చిన్న, నాని, ఖలీల్,, సద్దాం, సంతోష్,శేఖర్, కమ్రుద్దీన్, జమీర్, ఫయాజ్, గౌస్, అఖిల్, రవి, రామయ్య, మైబెల్లి తదితరులు పాల్గొన్నారు..

# కార్తీక మాస రుద్రాభిషేక వనభోజనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**




నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఆదివారం కార్తీక మాసం పురస్కరించుకొని వీరశైవ జంగమ సమాజం సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస రుద్రాభిషేక వనభోజనోత్సవ కార్యక్రమంలో పాల్గొనీ అక్కడ నిర్వహించిన పూజా మరియు అభిషేక కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద స్వీకరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట విఠల్ డాక్టర్ మరియు వీరశైవ జంగమ సమాజము సంఘం పెద్దలు సభ్యులు తదితర ముఖ్య నాయకులు,భక్తులు పాల్గొన్నారు



# డిజిటల్ గోల్డ్ కొంటున్నారా..?

**అయితే జాగ్రత్త! ఈ తప్పులు అస్సలు చేయకండి !**




కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ప్రమోట్ చేసే డిజిటల్ గోల్డ్ లేదా ఇ-గోల్డ్ ఉత్పత్తులతో పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలని భారత మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ హెచ్చరించింది. ఈ ఉత్పత్తులు తమ పరిధిలోకి రావని పేర్కొంది. ఇలాంటి మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెబీ వెల్లడించింది. అవి సెబీ నియంత్రణ పరిధికి వెలుపల ఉన్నాయని స్పష్టం చేసింది.

కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు ప్రమోట్ చేసే డిజిటల్ గోల్డ్ లేదా ఇ-గోల్డ్ ఉత్పత్తులతో పెట్టుబడిదారులు జాగ్రత్తగా ఉండాలని భారత మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ హెచ్చరించింది. ఈ ఉత్పత్తులు తమ పరిధిలోకి రావని పేర్కొంది. ఇలాంటి మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సెబీ వెల్లడించింది.

కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు బంగారంలో పెట్టుబడి పెట్టడానికి సులభమైన ఎంపికగా 'డిజిటల్ గోల్డ్' లేదా 'ఇ-గోల్డ్'ను ప్రోత్సహిస్తున్నాయని సెబీ తెలిపింది. అటువంటి డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులు సెబీ-నియంత్రిత గోల్డ్ పథకాల నుండి పూర్తిగా వేరు అని సెబీ స్పష్టం చేసింది. అవి సెక్యూరిటీలుగా భావించలేమని, కమోడిటీ డెరివేటివ్స్ (ఫ్యూచర్స్ ట్రేడింగ్) కిందకు రావని తెలిపింది. అవి సెబీ నియంత్రణ పరిధికి వెలుపల ఉన్నాయని స్పష్టం చేసింది.

ఈ డిజిటల్ గోల్డ్ ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టడం వలన పెట్టుబడిదారులు కౌంటర్ పార్టీ, కార్యాచరణ నష్టాలు వంటి గణనీయమైన నష్టాలకు గురయ్యే అవకాశం ఉందని %ూజుదీ×% హెచ్చరించింది. సెబీ నియంత్రిత పెట్టుబడి ఉత్పత్తులకు వర్తించే పెట్టుబడిదారుల రక్షణ నిబంధనలు అటువంటి క్రమబద్ధీకరించని డిజిటల్ గోల్డ్ పథకాలకు వర్తించవని నియంత్రణ సంస్థ స్పష్టం చేసింది.

బంగారంలో పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులు సెబీ నియంత్రిత ఎంపికల ద్వారా మాత్రమే చేయవచ్చని సెబీ పేర్కొంది. వీటిలో మ్యూచువల్ ఫండ్ల ద్వారా లభించే గోల్డ్ ఎక్స్చేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (గోల్డ్ ఇటిఎఫ్‌లు), ఎక్స్ఛేంజీలలో ట్రేడ్ అయ్యే కమోడిటీ డెరివేటివ్ కాంట్రాక్టులు, స్టాక్ ఎక్స్ఛేంజీలలో కొనుగోలు, అమ్మకం చేయగల ఎలక్ట్రానిక్ గోల్డ్ రసీదులు (ఇజిఆర్‌లు) ఉన్నాయని తెలిపింది. ఈ ఉత్పత్తులన్నింటిలో పెట్టుబడి పెట్టడానికి రిజిస్టర్డ్ మధ్యవర్తుల ద్వారా అనుమతి ఉందని, ఈ ఉత్పత్తులన్నీ సెబీ సూచించిన నియంత్రణ చట్రం పరిధిలోకి వస్తాయని సెబీ తెలిపింది.

డిజిటల్ బంగారం అంటే ఏమిటి?

డిజిటల్ బంగారం అనేది మీరు ఆన్‌లైన్‌లో బంగారాన్ని కొనుగోలు చేసే సౌకర్యం. కానీ ఈ బంగారం వాస్తవానికి సురక్షితమైన ఖజానాలలో నిల్వ చేయలేము. అంటే మీ పెట్టుబడికి నిజమైన బంగారం మద్దతు ఉంటుంది. మీరు దానిని తరువాత ఆభరణాలు లేదా బంగారు నాణేల రూపంలో తిరిగి పొందవచ్చు.

## నిబంధనలు-పన్నులు

అయితే, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నుండి ఇటీవలి నోటిఫికేషన్ ప్రకారం, డిజిటల్ బంగారం ప్రస్తుతం %ూజుదీ×% పెట్టుబడిదారుల రక్షణ నిబంధనలకు లోబడి లేదు. దీని అర్థం దానిలో పెట్టుబడి పెట్టేటప్పుడు జాగ్రత్త అవసరం. అదనంగా, డిజిటల్ బంగారం కి లోబడి ఉంటుంది. మీరు దానిని అమ్మితే, మీరు మూలధన లాభాల పన్ను, స్వల్పకాలిక లాభాల పన్ను కూడా చెల్లించాల్సి రావచ్చు..!



# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి





### - సమ్మేళనానికి హాజరైన ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు

జిన్నారం మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల చివరి రోజు ప్రచారంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి,రాష్ట్ర ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు, వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ లతో కలిసి ఎర్రగడ్డ డివిజన్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలను ముఖ్య నాయకులు విజ్ఞప్తి చేశారు. చివరి రోజు జరిగిన ప్రచారంలో రాష్ట్ర మంత్రులు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి చంద్రారెడ్డి ఇంటింటి ప్రచారంతోపాటు డివిజన్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు సంపత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు భాస్కర్, పాల్గొన్నారు.

# ఈనెల 11 నుండి 16 వరకు ప్రకృతి వైద్య చికిత్స శిబిరం ఏర్పాటు

### - 100 ఆరోగ్య సమస్యల పరిష్కారం




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో ఈనెల 11 తారీఖు నుండి 16 తారీకు వరకు రామాయంపేట లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని లయన్స్ క్లబ్ కోశాధికారి తిరుపతి గౌడ్, కార్యదర్శి జిపిస్వామి,లు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని వైశ్య భవన్ లో 11 నుండి 16 తారీకు వరకు ప్రకృతి వైద్య చికిత్స రాజస్థాన్ డాక్టర్ల చే 100కు పైగా ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీనికిగాను 200 రూపాయల సభ్యత రూసమును చెల్లించి మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలన్నారు. ఇట్టి అవకాశాన్ని నిజాంపేట గ్రామ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట లయన్స్ క్లబ్ సభ్యులు అజ్గర్, బూరుపల్లి శివకుమార్, నాయిని వెంకటేశం, ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు వినయ్ గౌడ్,తిరుపతి, మహేష్,బండారి చంద్రయ్య, శ్రీనివాస్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, తమ్మలి రమేష్, యాద గౌడ్, పంజాశ్రీనివాస్,చల్మేటి నాగరాజు,లచ్చపేట రాములు గౌడ్, జీడి.చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ స్తంభానికి ఒరిగిన ప్రహరీ గోడ తొలగింపు

### – నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన




జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామికవాడలో పొంచి ఉన్న ప్రమాదం శీర్షికన ఆదివారం నేటి దినపత్రిక సూర్య లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు.ఈ మేరకు విద్యుత్ శాఖ ఏడి మాధవరావు ఆదేశాల మేరకు ఏ ఈ రామకృష్ణారెడ్డి విద్యుత్ సిబ్బందితో ప్రహరీ గోడ శిథిలమై విద్యుత్ స్తంభానికి ఒరగడం పరిశీలించి తగు చర్యలు తీసుకున్నారు. వర్షాలకు గోడ శిథిలమై పక్కనే ఉన్న స్తంభానికి ఒరగడంతో ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉండడంతో స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగి శిథిలమైన గోడను పూర్తిగా తొలగించారు. పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించిన విద్యుత్ అధికారులకు పారిశ్రామిక వాడ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సాయిబాబా ద్వాదశ వార్షికోత్సవాలు

### -108 కళాశాలతో ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ బాల్ రెడ్డి ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని కేబీఆర్ కాలనీ శ్రీ సాయిబాబా ఆలయంలో సమర్థ సద్గురు సాయినాథ ద్వాదశ వార్షికోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సాయినాథుడి సన్నిధిలో 108 కళాశాలతో అభిషేక పూజలు పంచామృత అభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ద్వాదశ వార్షికోత్సవాలను రెండు రోజులపాటు నిర్వహించనున్నారు. సాయినాథుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొన్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదగిరి, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నీట మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని చెక్ డ్యాం సమీపంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...మండల పరిధి నార్సింగి గ్రామానికి చెందిన వడ్ల మహేష్(33) గ్రామానికి చెందిన నర్సింలు అనే స్నేహితుడితో కలిసి బుధవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా ఏడుపాయల ఆలయానికి వెళ్లారు.అక్కడి నుంచి మహేష్ హైదరాబాద్ లో బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పడంతో నర్సింలు ఒక్కడే తిరిగి గ్రామానికి వెళ్లాడు.కాగా మరుసటి రోజు బంధువులకు వాకబు చేయగా మహేష్ తన వద్దకు రాలేదని చెప్పారు.దీంతో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం గాలించారు.శనివారం ఠాణాలో ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో శనివారం రాత్రి ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో నీటిలో తెలియాడుతున్న యువకుడి మృతదేహం స్థానికులకు కనిపించింది.దీంతో పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.ఆనవాళ్లను బట్టి మృతి చెందింది మహేష్ గా నిర్ధారించారు.కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.మృతుడి తల్లి వజ్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎగిరేది కాంగ్రెస్ జెండా

- పేదల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి..
- నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి..
- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి..



దుబ్బాక మేజర్ న్యూస్ జూబ్లీహిల్స్ ఉప న్నికల ప్రచారంలో చివరి రోజైనా ఆదివారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్ పేట డివిజన్ పరిధిలోని సమత కాలనీలో 4,5,6,7,8, వార్డులలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. దుబ్బాక, చేగుంట,తొగుట రాయపోల్ దౌల్తాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఉప ఎన్నికల్లో చేతి గుర్తు పై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అధికార పార్టీకి అండగా నిలవడం ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించాలని. నవీన్ యాదవ్ కు ఒక అవకాశం ఇచ్చి మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరారు. అభివృద్ధి సంక్షేమం అందించే చేతి గుర్తు పై మీ విలువైన ఓటు తో నవీన్ యాదవ్ ను గెలిపించాల్సిందిగా కోరారు.పేదల సంక్షేమం కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి.నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా షేక్ పేట డివిజన్ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. డివిజన్‌లో గల్లి గల్లి గడప గడప ప్రజల్లో జోరుగా ప్రచారం నిర్వహించి ప్రజలతో ఆత్మీయంగా కలుసుకొని నవీన్ యాదవ్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను అందజేస్తూ. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ భవిష్యత్తులో జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత అందంగా నవీన్ యాదవ్ తీర్చు దిద్దుతారని ప్రజలకు భరోసా కల్పిస్తూ చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని కోరడం జరిగిందన్నారు.



# లాయర్ పట్టా సర్టిఫికేట్ అందజేత



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం అక్కన్నపేటకు చెందిన పవన్‌కు ఆదివారం హైకోర్టు బార్ కౌన్సిల్ అసోసియేషన్ చైర్మన్ చేతుల మీదుగా లాయర్ సర్టిఫికేట్ అందజేయడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన పవన్ చిన్ననాటి నుంచే ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు కొనసాగించి, వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ఎల్.ఎల్.బి పూర్తి చేశాడు. కుటుంబ ఆర్థిక ఇబ్బందులను పట్టించుకోకుండా తండ్రి లక్ష్మణ్ పార పనులు, తల్లి శైలజ బీడీ తయారీ, వ్యవసాయ కూలి పనులతో కుమారుడి చదువులను కొనసాగించారు. వారి త్యాగం వల్లే లా రంగంలో అడుగుపెట్టిన పవన్, హైకోర్టు లాయర్‌గా గుర్తింపు పొందడం గ్రామానికి గర్వకారణమైంది. తల్లిదండ్రులే తన విజయానికి మూలస్తంభమని పవన్ భావోద్వేగంగా తెలిపారు. గ్రామ ప్రజలు పవన్‌ను అభినందిస్తూ, గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచాడని అభిప్రాయపడ్డారు.

# నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ అధికారులు

## - సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం

## - విద్యుత్ అధికారులు తీరుపై కాలనీవాసుల ఆగ్రహం



చేర్యాల మేజర్ న్యూస్ చేర్యాల మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరు గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండడంతో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులకు అనేక సార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి స్పందన లేదని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీ మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆ స్తంభాలకు వాహనాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ స్తంభాలు జరిపించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని కాలనీ వాసులు కోరారు.

# కన్నుల పండువగా కార్తీకమాస వనభోజనాలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : కార్తీక మాసం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా వీరాశైవ లింగయత్ సమాజం ఆధ్వర్యంలో లోక కళ్యాణర్థమై సార్వజనిక పాదయాత్ర కార్తీక మాస వనభోజనాలు కార్యక్రమం శ్రీ కోటి బిల్వ లింగేశ్వర క్షేత్రం, జంగమయ్య గుట్ట తంగడపల్లి గ్రామంలో కన్నుల పండువగా జరిగింది. ఉదయం 9 గంటలకు బసవేశ్వర మందిరం సధశివాపేట నుండి పాదయాత్ర మొదలుకొని సూరారం క్రాస్ రోడ్ మీదుగా జంగమయ్య గుట్ట, తంగడపల్లి వరకు కోలాటం, శ్రీ తుల్జా భవాని భజన మండలి ద్వారా మహిళలు బతుకమ్మ ఆడుకుంటూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు శివయోగి శివచర్య మహారాజ్, అవధూత గిరి మహారాజ్ బర్ధిపూర్, డాక్టర్ బసవలింగ అవధూత మల్లన్న గుట్ట, గారు పాల్గొని ఆశీర్వచనలు ఇచ్చారు. అనంతరం జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ మాట్లాడుతూ వీరాశైవ లింగాయత్ సమాజం ఐక్యంగా ముందుకు వెళ్లాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన మనశాతి కలుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయి, శివరాజ్ పాటిల్, బిజెపి నాయకులు కొవ్వు సంగమేశ్వర్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు అడికె జగదీశ్వర్, మల్లికార్జున్ పాటిల్, నాయి కోటి రామప్ప, సులుగంటి సత్యవ్రత్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, జిల్లా సలహాదారు అనిమిశెట్టి జయప్రకాశ్, గండిగా రాజు, సిద్దన్న పాటిల్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అపర్ణ పాటిల్, యువజన అధ్యక్షులు బుగ్గన్న గారి మల్లికార్జున్, ప్రశాంత్ పాటిల్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, సంగారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శివకుమార్, అరుణ కౌలాస్, మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, కార్యదర్శి గొర్రెగట్టు శారద తదితరులు పాల్గొన్నారు.





# నంగునూరు జర్నలిస్టుల కార్యవర్గం ఏర్పాటు



మేజర్ న్యూస్, నంగునూరు: నంగునూరు మండల జర్నలిస్టుల కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా నాగిళ్ళ మహేందర్ గౌడ్ , అధ్యక్షుడు బూసిరెడ్డి నరోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు గా సొప్పరి రాములు, పంగ రవి, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా చేర్యాల తులసీదాస్, కోశాధికారిగా పంగ లింగం, సహాయ కార్యదర్శి లు గా జంగిటి సత్యం, చిలివేరి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రంగు రాజు గౌడ్, పొల్సాని సుధాకర్, వనపర్తి శివ,చల్లారం రాజశేఖర్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారి న్యాలకొండ శ్రీధర్ రెడ్డి ప్రకటించారు.

# గ్యాస్ గుండెపోటు మధ్య తేడా ఇదే..



మనలో చాలా మంది ఛాతీ నొప్పి లేదా ఏదో ఒక సమయంలో మంటను అనుభవిస్తారు. కొన్నిసార్లు మనం దానిని గ్యాస్ అని అనుకుంటాము.. కానీ.. మరికొన్నిసార్లు అది గుండెపోటు కావచ్చు అని భయపడతాము. నిజానికి, గ్యాస్ గుండెపోటు రెండూ వాటి ప్రారంభ లక్షణాలలో చాలా పోలి ఉంటాయి.. ముఖ్యంగా ఛాతీ నొప్పి లేదా భారమైన నొప్పి విషయానికి వస్తే.. ప్రజలు తరచుగా గందరగోళానికి గురవుతారు.. గ్యాస్ నొప్పి అంటూ సకాలంలో చికిత్స తీసుకోరు.. ఇది గుండెకు సంబంధించినవి అయితే.. అత్యవసర పరిస్థితికి దారి తీయొచ్చు.. అంటున్నారు వైద్య నిపుణులు..గ్యాస్ సమస్యలు సాధారణంగా కడుపుకు సంబంధించినవి.. అత్యంత ప్రమాదకరమైనవి కావు. మరోవైపు, గుండెపోటు అనేది తీవ్రమైన వైద్య అత్యవసర పరిస్థితి.. ఇక్కడ ఆలస్యం ప్రాణాంతకం కావచ్చు. అందువల్ల, గ్యాస్ నొప్పి గుండెపోటు నొప్పి మధ్య తేడాలను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.. అయితే.. ఎప్పుడు.. ఎలాంటి పరిస్థితుల్లో మీరు వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.. అనే విషయాలపై అవగాహనతో ఉండటం ముఖ్యం.. కాబట్టి, గ్యాస్ నొప్పి గుండెపోటు మధ్య వ్యత్యాసాన్ని తెలుసుకోవడంతోపాటు.. రెండింటి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవచ్చో ఈ కథనంలో తెలుసుకుందాం.

1. ఎక్కడ ఏ రకమైన నొప్పి వస్తుంది గ్యాస్ నొప్పి సాధారణంగా ఉదరం పైభాగంలో లేదా ఛాతీ దిగువ భాగంలో వస్తుంది. ఇది మండుతున్న అనుభూతి, కుట్టిన అనుభూతి లేదా తిమ్మిరి లాగా అనిపిస్తుంది. శరీర స్థితిలో మార్పుతో ఈ నొప్పి తగ్గవచ్చు లేదా స్థానం మారవచ్చు. ప్రేగు కదలిక తర్వాత ఉబ్బరం, త్రేనుపు %-% ఉపశమనం వంటి లక్షణాలతో గ్యాస్ కూడా ఉంటుంది. మరోవైపు, గుండెపోటు పూర్తిగా భిన్నంగా ఉంటుంది. ఈ నొప్పి ఛాతీ మధ్యలో భారంగా, ఒత్తిడిగా లేదా బిగుతుగా అనిపిస్తుంది. ఏదో గుండెను కుదిస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఈ నొప్పి సాధారణంగా ఎడమ చేయి, దవడ, మెడ లేదా వీపు వరకు ప్రసరిస్తుంది. ముఖ్యంగా, శరీర స్థానాన్ని మార్చడం లేదా త్రేనుపు చేయడం ద్వారా ఇది ఉపశమనం లభించదు.

2. నొప్పి వ్యవధి దాని ఉపశమనం ఎలా గ్యాస్ నొప్పి కొన్ని నిమిషాల నుండి 1-2 గంటల వరకు ఉంటుంది. గ్యాస్ త్రేనుపు లేదా మలం ద్వారా విడుదలైన వెంటనే ఉపశమనం లభిస్తుంది. ఈ నొప్పి కొద్దికొద్దిగా వచ్చి పోతుంది. మరోవైపు, గుండెపోటు నొప్పి సాధారణంగా 15-20 నిమిషాల కంటే ఎక్కువసేపు ఉంటుంది. విశ్రాంతి తీసుకున్నప్పటికీ ఉపశమనం ఉండదు.. నిరంతరం.. తీవ్రమయ్యే నొప్పి ప్రమాదానికి సంకేతం కావచ్చు.

3. లక్షణాలలో తేడాలు: గ్యాస్ట్రిక్ సమస్యలు ఉబ్బరం, గ్యాస్, త్రేనుపు, తేలికపాటి అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఇది సాధారణంగా చెమట లేదా తలతిరుగుటకు కారణం కాదు. గుండెపోటుకు చల్లని చెమటలు, శ్వాస ఆడకపోవడం, తలతిరుగుట, వికారం, బలహీనత, కొన్ని సందర్భాల్లో మూర్ఛపోవడం వంటి నిర్దిష్ట లక్షణాలు ఉంటాయి. మహిళలు కడుపు నొప్పి, అసాధారణ అలసట, తలనొప్పి వంటి ప్రత్యేక లక్షణాలను కూడా అనుభవించవచ్చు.

దీన్ని ఎలా నివారించాలి?

గ్యాస్ గుండెపోటు రెండింటినీ నివారించడానికి, జీవనశైలిలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గ్యాస్‌ను నివారించడానికి, ఒకేసారి ఎక్కువగా తినడం మానేయండి. బీన్స్, కోలా, కారంగా ఉండే ఆహారాలను నివారించండి. సమయానికి తినండి, ఒత్తిడిని తగ్గించుకోండి.. నెమ్మదిగా తినండి. అదనంగా, గుండెపోటులను నివారించడానికి, ప్రతిరోజూ మితమైన వ్యాయామం చేయండి. ధూమపానం మానేయండి. బరువును నియంత్రణలో ఉంచండి. మీ రక్తపోటు కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఒత్తిడిని తగ్గించడానికి ప్రయత్నించండి. పుష్కలంగా నీరు తాగండి.. తగినంత నిద్ర పొందండి.

# చక్కెర తీసుకోవడం ఆపండి



టీ, కాఫీ, స్వీట్లు, బిస్కెట్లు, శీతల పానీయాలు - ప్యాక్ చేసిన ఆహారాలలో కూడా చక్కెరను విస్తృతంగా ఉపయోగిస్తారు. అయితే, చక్కెర క్రమంగా ఆరోగ్యానికి గణనీయమైన హాని కలిగిస్తుంది. కాబట్టి, మీరు 15 రోజులు చక్కెరను తినకుండా ఉంటే శరీరంలో సంభవించే మార్పులేంటి..? ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..భారతీయ ఇళ్లలో చక్కెరను విస్తృతంగా ఉపయోగిస్తారు.. టీ - కాఫీ నుంచి ప్రతి తీపి వంటకం వరకు.. పంచదారను ఉపయోగిస్తారు. అయితే, చాలా మందికి చక్కెర వినియోగం, స్వీట్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి బాగా తెలుసు.. అందువల్ల, తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలనుకునే వారు చక్కెర తీసుకోవడం తగ్గించి, తీపి కోసం బెల్లం లేదా తేనె వైపు మొగ్గు చూపుతున్నారు. మరికొంతమంది అయితే.. చక్కెరను పూర్తిగా వదులుకున్నారు. మీ ఆహారం నుంచి చక్కెరను తొలగించడం వల్ల శరీరంలో గణనీయమైన మార్పులు వస్తాయని నిపుణులు కూడా చెబుతున్నారు.ఈ మార్పులు సానుకూలంగా.. ప్రతికూలంగా ఉండవచ్చు. కాబట్టి, మీరు చక్కెరను నివారించాలని చూస్తున్నట్లయితే, ఈ వార్త మీ కోసమే. 15 రోజులపాటు చక్కెర మానేసిన తర్వాత శరీరంలో సంభవించే మార్పుల గురించి తెలిస్తే మీరే షాకవుతారు.. హార్వర్డ్‌లో శిక్షణ పొందిన డాక్టర్ సౌరభ్ సేథ్ చక్కెర మానేస్తే కనిపించే మార్పులేంటో వివరించారు..ఈ మేరకు డాక్టర్ సేథ్ వీడియోను షేర్ చేశారు. హార్వర్డ్‌లో శిక్షణ పొందిన వైద్యుడు సౌరభ్ సేథ్ తరచుగా తన సోషల్ మీడియాలో వీడియోల ద్వారా ఆరోగ్య చిట్కాలను పంచుకుంటారు.. ఈసారి, మీరు 15 రోజులు చక్కెరను వదులుకుంటే శరీరంలో సంభవించే మార్పులను ఆయన వివరించారు. అతని ప్రకారం, ఈ నిర్ణయం ప్రారంభంలో కొంచెం సవాలుగా అనిపించవచ్చు.. కానీ చివరికి, ఇది మీకు చాలా ప్రయోజనాలను అందిస్తుంది. మీరు 15 రోజులు చక్కెర మానేస్తే ఏమవుతుంది? చక్కెరను తగ్గించడం వల్ల చర్మపు మంట కొవ్వు తగ్గుతుందని డాక్టర్ సేథ్ వివరిస్తున్నారు. ఇది మీ ముఖం మరింత పదునుగా.. ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇది కాలేయంలో కొవ్వు నిల్వలను కూడా తగ్గిస్తుంది.. ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. ఇంకా, కళ్ళ చుట్టూ ఉబ్బరం కూడా క్రమంగా తగ్గుతుంది.మీరు 15 రోజులు చక్కెర తినకపోతే ఈ మార్పులు కనిపిస్తాయి.15 రోజుల పాటు చక్కెర వాడకాన్ని నివారించడం వల్ల కడుపుపై అత్యధిక ప్రభావం చూపుతుందని డాక్టర్ సేథ్ వివరించారు. చక్కెర వాడకాన్ని మానేయడం వల్ల ఆరోగ్యకరమైన పేగు మైక్రోబయోమ్ ఏర్పడుతుంది. ముఖంపై ఎరుపు లేదా మొటిమలు ఉన్నవారు చక్కెర వాడకాన్ని మానేసిన తర్వాత స్పష్టమైన - ఆరోగ్యకరమైన చర్మాన్ని అనుభవించవచ్చు.. ఎందుకంటే చక్కెర వాడకాన్ని పెంచుతుంది. చక్కెర తీసుకోవడం తగ్గించడం వల్ల మొటిమలు.. మచ్చలు క్రమంగా తగ్గుతాయి. అయితే, మొదటి కొన్ని రోజుల్లో మీరు చిరాకుగా అనిపించవచ్చు.. కానీ మీరు పట్టుదలతో ఉండాలని సూచించారు.


# సైబరాసురుల స్వైర విహారం

సైబర్ నేరాలు విచ్చలవిడిగా సాగుతుండడం, లక్షలు, కోట్ల రూపాయలు దోపిడీ కావడం ప్రభుత్వానికి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు తీరని సమస్యగా పరిణమిస్తోంది. అనేక రూపాల్లో ఇవి చాపకిందనీరులా సాగుతున్నాయి. అంతా జరిగిపోయాకనే బాధితులకు వీటి మోసం బయటపడుతోంది. ఈ పరిణామాలకు కొందరు బాధితులు ఆర్థికంగా, మానసికంగా కృశించి వ్యాధిగ్రస్తులు కావడమేకాక, కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు జరిగాయి. ఇటీవల కొన్ని నెలలుగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో సైబర్ నేరాలు బాధితులను భయకంపితులు చేస్తున్నాయి. ఇడి, సిబిఐ, ఆర్‌బిఐ సంస్థల పేర్లనే కాదు చివరికి సుప్రీం కోర్టు పేరు చెప్పి కూడా నకిలీ అరెస్టు వారెంట్లు బాధితులకు పంపుతున్నారు. ఈ సమస్యపై సుప్రీం కోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. సుమోటోగా తీసుకున్న ఓ డిజిటల్ అరెస్టు కేసు విచారణ సందర్భంగా కేంద్రం, సిబిఐలకు తమ స్పందన తెలపాలని ఆదేశించింది. హర్యానా లోని అంబాలాకు చెందిన 73 ఏళ్ల ఓ మహిళ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్‌కి సైబర్ నేరగాళ్ల బెదిరింపులపై ఫిర్యాదు చేసింది. తనను 'డిజిటల్ అరెస్ట్' చేయాల్సిందిగా సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసినట్టు ఉన్న ఒక పత్రాన్ని నేరగాళ్లు తనకు చూపించారని ఆమె పేర్కొంది. రూ. కోటి ఇస్తే ఈ అరెస్టు నుంచి బయటపడవచ్చని బెదిరించారని వివరించింది. సాక్షాత్తు సుప్రీం కోర్టే ఆదేశాలు జారీ చేసినట్టు నకిలీ పత్రాలు సృష్టించి నేరగాళ్లు బెదిరిస్తుండడం సుప్రీంకోర్టు ధర్మాసనానికి మింగుడు పడడం లేదు. దీనిపై ధర్మాసనం విచారణ నిర్వహించడం గమనార్హం. ఈ దీనివల్ల ప్రజలకు న్యాయవ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటుందని ధర్మాసనం ఆందోళన వెలిబుచ్చింది. ఇవి సాధారణ మోసాలుగా భావించకూడదని, వీటిని బయటపెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర పోలీసుల మధ్య సమన్వయం అవసరమని అభిప్రాయపడింది. ఈ ఏడాది జూన్‌లో డిజిటల్ పేమెంట్స్ అవార్డ్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డిజిటల్ అరెస్టుల మోసాలను అరికట్టేందుకు సరైన పరిష్కారాలతో ముందుకు రావాలని ఫిన్‌టెక్, స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ వృద్ధురాలిని మోసగించి రూ. 35 లక్షలు కాజేసిన సంఘటనపై శుక్రవారం (అక్టోబర్ 17) సైబర్ క్రైమ్ విభాగానికి ఫిర్యాదు అందడం గమనార్హం. లండన్ ఎయిర్ పోర్టులో మీ అబ్బాయికి ప్రమాదంలో తలకు పెద్ద గాయాలయ్యాయని, ఆస్పత్రిలో చికిత్స కోసం అర్జెంట్‌గా చేర్చాలని నమ్మించి ఆమె దగ్గరనుంచి డాక్టరు పేరుతో ఓ వ్యక్తి రూ. 35.23 లక్షలు కాజేశాడు. ఆమె నేరుగా తన కుమారుడితోనే మాట్లాడడంతో అసలు మోసం బయటపడింది. హైదరాబాద్‌లోనే గత ఏడాది నవంబర్‌లో 48 ఏళ్ల మహిళను లక్ష్యంగా చేసుకుని డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి మోసాలకు పాల్పడిన ముఠాలోని కీలక వ్యక్తిని ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. పోలీస్ అధికారులుగా నటించి మనీలాండరింగ్‌తో సంబంధాలు ఉన్నాయని, ఆమె ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారు రుణాలు, తదితర వ్యక్తిగత రుణాల నుండి పెద్ద మొత్తంలో డబ్బు పంపాలని ఈ ముఠా ఒత్తిడి తెచ్చింది. ఆధార్, ఇతర వ్యక్తిగత వివరాలు సేకరించి డిజిటల్ అరెస్టుకు పాల్పడ్డారు. చివరకు బాధితురాలి ఫిర్యాదుతో మొత్తం ఐదుగురు నిందితులను సైబర్‌క్రైమ్ యూనిట్ అరెస్టు చేయగలిగింది.ఈ ఏడాది సెప్టెంబరులో హైదరాబాద్ మధురానగర్‌కు చెందిన 76 ఏళ్ల మహిళను బెంగళూరు పోలీసుల వేషంలో నేరగాళ్లు మానవ అక్రమ రవాణా కేసు నమోదైందని బెదిరించారు. సుప్రీం కోర్టు జారీ చేసినట్టు నకిలీ పత్రాలను చూపించి డిజిటల్ అరెస్టు చట్రంలో బంధించారు. దీంతో బాధితురాలు సెప్టెంబర్ 6న తన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 6.6 లక్షలను సైబర్ నేరగాళ్ల ఖాతాలోకి జమ చేసింది. అంతటితో సైబర్ నేరగాళ్లు ఆగలేదు.

సూర్య
సోమవారం 10 నవంబర్ 2025

# కనుమరుగవుతున్న పెద్ద తరం

- తరం వెళ్ళిపోతున్నది
- ఆ ప్రేమ అనురాగాలు కనుమరుగవుతున్నాయి
- సాంకేతికలో ముందుకు వెళ్తున్నాం
- విలువల్లో వెనుక ఉంటున్నాం






దంతాలపల్లి,నవంబర్ 9 మేజర్ న్యూస్ (సూర్య): ఒక్కొక్కరుగా మనకు శాశ్వత వీడ్కోలు పలుకుతూ ఒక తరం కనుమరుగవుతోంది.అన్నం తినేముందు ఇతరుల ఆకలిని గుర్తించిన తరం.ఇరుకు ఇళ్లల్లో గొప్ప ప్రేమతో బ్రతికిన తరం.బాధ్యతల్ని ఎరిగిన తరం. 'నేను' అనకుండా 'మనం' అంటూ బతికిన తరం.డిగ్రీలు లేకున్నా, జీవితాన్ని చదివిన తరం.గడియారం లేకున్నా, సమయాన్ని సద్వినియోగం చేసుకున్న తరం.ఇంటర్నెట్ చూడకుండా జ్ఞానాన్ని నింపుకున్న తరం.కాలిక్యులేటర్ లేకున్నా లెక్కలు చేయగలిగిన తరం.మొబైల్ ఫోన్ లు లేకున్నా స్నేహ సంభాషణలకు లోటు లేని తరం.టీవీలు లేకున్నా వినోదంగా కాలం గడిపిన తరం.జిపిఎస్ లు లేకున్నా గమ్యం ఖచ్చితంగా చేరగలిగిన తరం.సాంకేతికత లేకున్నా సుఖసంతోషాలతో బతికిన తరం.ఏసిలు, కూలర్లు లేకున్నా ఆరుబయట హాయిగా నిద్రించిన తరం.మినరల్ వాటర్ కు బదులు చెరువు/బావి నీళ్లు తాగి ఆరోగ్యంగా బతికిన తరం.పిజ్జాలు, బర్గర్లు కాకుండా పీచు మిఠాయిలు, పేలాలు తిని ఆనందంగా బ్రతికిన తరం.రాత్రిళ్ళు ఇంటి అరుగులపై హాయిగా కబుర్లు చెప్పుకుంటూ ఆనందంగా బ్రతికిన తరం.ఆరో ఏడు వచ్చే వరకు పిల్లల బాల్యాన్ని ఆటపాటలతో నింపిన తరం.ఆ తర్వాత పైసా ఫీజు లేని సర్కారు బడుల్లో తెలుగు మీడియంలో పిల్లలను చదివించి – అటు తెలుగు లోనూ, ఇటు ఇంగ్లీష్ లోనూ పండితులు అయ్యేలా పిల్లలను తీర్చిదిద్దిన తరం.కిలోమీటర్ల దూరాన్ని సైతం అవలీలగా నడవగలిగిన తరం.క్రమశిక్షణ తప్పిన పిల్లవాడికి స్కూల్ లో టీచర్ నాలుగు దెబ్బలు వడ్డిస్తే – వాడికి మరో పది దెబ్బలు ఇంట్లో వడ్డించిన తరం.వీధి నాటకాలను, తోలు బొమ్మలాటలను, బుర్రకథలను ఆస్వాదించిన తరం.సెన్సార్ అవసరం లేని సందేశాత్మక నలుపు–తెలుపు సినిమాలు చూసిన తరం.ఇంటి ముంగిటిని ముగ్గులతో అలంకరించిన తరం.పని మనుషులతో, యోగాలతో, జిమ్ లతో పని లేకుండా, బండెడు చాకిరీ చేసుకుంటూ, చెమటను చిందించి వందేళ్లు బతికిన తరం.బంధాలకు, బంధుత్వాలకు విలువనిచ్చిన తరం.ఆస్తులకన్నా, ఆప్యాయతలకు, అనుబంధాలకు ప్రాముఖ్యత నిచ్చిన తరం.ఉమ్మడి కుటుంబాలుగా ఆనందంగా జీవించిన తరం.భేదాభిప్రాయాలున్నా అందర్నీ కలుపుకుని వెళ్ళగలిగిన తరం.వ్యాపారంలో కల్తీకి చోటివ్వని తరం.ఇతరుల మేలు కోరుకున్న తరం.నీతి నిజాయితీలతో మోసాలు చెయ్యకుండా బతికిన తరం.రాళ్లు తిన్నా అరిగించు కోగలిగిన తరం.కార్పొరేట్ హాస్పిటల్స్ లేకున్నా ఆరోగ్యంగా జీవించిన తరం.హార్ట్ ఎటాక్, క్యాన్సర్ ల గురించి తెలియని తరం.బీపీలు, షుగర్ లను దరిచేరనీయని తరం.లాంతర్లతో జీవితంలో వెలుగులు నింపుకున్న తరం.కష్టాల్ని ధైర్యంగా ఎదుర్కొన్న తరం.ఎంత ఉన్నా ఇంకా ఇంకా కావాలనే దురాశ లేకుండా ఆనందంగా జీవించిన తరం.ఆడంబరాలకు దూరంగా ఉన్న తరం. పోస్ట్ కార్డులపై సంభాషణలు జరిపిన తరం.త్యాగాలతో పిల్లల భవిష్యత్ కు పునాదులు వేసిన తరం. కులమతాలకు అతీతంగా సోదరభావంతో బతికిన తరం.కాఫీ, టిఫిన్ లు లేకుండా చద్దన్నం తిని స్కూల్ కు పరుగెత్తిన తరం.....అలాంటి తరంలోని అపురూపమైన వ్యక్తులు నేడు ఒక్కొక్కరుగా మనల్ని విడిచి వెళ్లిపోతున్నారు.వారిని కోల్పోతుంటే సర్వం కోల్పోతున్నట్టుగా అనిపిస్తుంది.వెళ్లిపోతున్న ఆ తరం వాళ్ల నుండి ఈ తరం ఏమీ నేర్చుకోకపోతే – భవిష్యత్తు అంధకారమే!ఆ తరం నిజంగా మన సంస్కృతి, మన విలువల ప్రతిరూపం. వాళ్ల లాంటి మనసులు మళ్లీ రావు... వారిని కోల్పోవడం అంటే మన మూలాలను కోల్పోవడమే....ఆ తరం చూపిన విలువలు, ప్రేమ, నిజాయితీ ఈ తరం నేర్చుకోవాలి...సాంకేతికతతో ముందుకెళ్తున్నాం కానీ విలువలతో వెనక్కి వెళ్తున్నాం ఆ తరం మనకు మానవత్వం అంటే ఏమిటో నేర్పింది...లాంతర్ల కాంతిలో వెలుగులు నింపింది ఆ తరం – కరెంట్ దీపాల వెలుగులో చీకట్లు పెంచుకుంటోంది ఈ తరం.వాళ్లు మనకు నేర్పింది ప్రకృతి తో సహజీవనం. మనం నేర్చుకుంటున్నది యాంత్రిక జీవనం.ఔనా? కాదా? ఎవరికి వారు వేసుకోవలసిన ప్రశ్న.



## హైకోర్టు న్యాయవాదిగా శ్రీనివాస్



మరిపెడ,నవంబర్ 09,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం దంటకుంట తండాకు చెందిన భూక్య శ్రీనివాస్ నాయక్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాదిగా ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. గిరిజన ప్రాంతం, మారుమూల తండా నుంచి ప్రస్థానాన్ని ప్రారంభించి క్రమశిక్షణతో నిబద్ధతతో ఉన్నత చదువులు చదివి న్యాయశాఖలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో న్యాయవాదిగా చేరారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం మహబూబాబాద్ జిల్లాలో పూర్తి చేయగా లా విద్యను సంగారెడ్డిలోని టి టి డబ్ల్యూ ఆర్ కళాశాల నుంచి పూర్తి చేసినట్లు తెలిపారు. న్యాయవిద్య పూర్తి అనంతరం హైకోర్టులో న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేసినట్లుగా తెలిపారు.మొత్తం రాష్ట్రం నుంచి 800 మంది ప్రమాణ స్వీకారం చేయగా మహబూబాబాద్ జిల్లా నుంచి ఇద్దరు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ స్థాయికి ఎదగడానికి కృషి చేసిన తల్లిదండ్రులకు గురువులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తన వృత్తిలో నిబద్ధతతో సమాజానికి న్యాయం సేవ సమానత్వం అందించేందుకు కృషి చేస్తానన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

### – ఆపదలో మేమున్నామంటూ భరోసా ఇచ్చిన తోటి మిత్రులు



పెద్దవంగర, నవంబర్ 9 (సూర్య న్యూస్): ఆపదలో మేమున్నామంటూ చనిపోయిన మిత్రుని కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక చేయూతనందించారు. పెద్ద వంగర ఉన్నత పాఠశాలలో 1997-98 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులలో పెద్దవంగర మండలం పోచారం గ్రామం బద్రు తండాకు చెందిన తోటి మిత్రుడు ధరావత్ సోమని (41 )ఇటీవల మృతిచెందగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి 21 వేల రూపాయలను మిత్రుల నుండి సేకరించి ఆది వారం మృతుడి భార్యకు అందించారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికన్న మిన్న ఏదీ లేదని, కష్టసుఖాలలో పాలు పంచుకునే ఏకైక వ్యక్తి ఒక స్నేహితుడు మాత్రమేనని, మా అందరి మధ్యలో నుండి సోమని దూరం కావడం, అతని చెరగని స్మృతులను మరిచి పోలేకపోతున్నామని గుర్తు చేసుకుంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో కొమురమల్లు, సంపత్, రాము, సోమన్న, శ్రీనివాస చారి, లక్ష్మణ్, మేనక, రోజా, లలిత, కళ్యాణి, నాగమణి, ఉదయ్, కుమార్, నరేష్, రమేష్, మురళి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, గోపాల్, స్వామి, ఎర్రన్న, మహేందర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలో గోల్డ్ జాతీయ స్థాయికి ముల్కనూర్ ఆదిత్య

### – ప్రశంసించిన ఏకెవిఆర్ కళాశాల యాజమాన్యం



భీమదేవరపల్లి, నవంబర్ 09(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల ఆదిత్య క్రీడారంగంలో ప్రతిభ చాటాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 క్రీడా పోటీలలో 400 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించి కీర్తి సాధించాడు. ఈ విజయంతో ఆదిత్య జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ మేరకు ఆదివారం ఏ.కె.వి.ఆర్ కళాశాల కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపాల్ భూపతి శ్రీకాంత్, ఆదిత్యను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థి కృషి, పట్టుదల అభినందనీయమని పేర్కొన్నారు. ఈ నెల 25న హర్యానాలో జరగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ఆదిత్య పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సహ విద్యార్థులు జాతీయస్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ఎన్నికలపై ఉన్న శ్రద్ధ

# పంట నష్టం జరిగిన రైతులపై లేదా

### – బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ

కొడకండ్ల, నవంబర్ 09మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వానికి, నాయకులకు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంపై ఉన్న శ్రద్ధ మొంథా తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులపై లేదా అని బీఆర్ఎస్ కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సిందె రామోజీ మండిపడ్డారు. 6 గ్యారంటీల హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించడానికి సమయం లేదా అని అన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్ లో మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు కూడా సంతోషంగా లేదని రైతుల బాగోగులు చూసుకోలేని ఏ ప్రభుత్వం బాగుండదని రైతులకు అన్యాయం చేయొద్దని వెంటనే పంట నష్టం జరిగిన రైతులను పరామర్శించి నష్టపరిహారం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కృషి చేయాలని అన్నారు.





## మునిదేవునిపల్లి ప్రభుత్వ భూసేకరణపై నేడు గ్రామసభ

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మునిదేవునిపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 92లో టీజీఐఐసీ పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం నేడు ఉదయం 9 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు కొండాపూర్ మండల తహసీల్దార్ తెలిపారు. సంగారెడ్డి రెవెన్యూ డివిజనల్ అధికారి, టీజీఐఐసీ అధికారులు సమక్షంలో జరిగే ఈ గ్రామసభలో భూ సేకరణకు సంబంధించిన అంశాలు, సంబంధించిన వివరాలు గ్రామస్తులకు తెలియజేయనున్నారు. మునిదేవునిపల్లి నుండి మైతాబూఖాన్ గూడకు వెళ్లే రహదారి పక్కనే సర్వే నంబర్ 92లో కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, అసైన్డ్ పట్ట దారులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొనాలని తహసీల్దార్ కోరారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న వట్టిపల్లి పోలీసులు.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని వివిధ రోడ్లపై వట్టుపల్లి పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. ప్రతి డ్రైవర్ లైసెన్స్ ,ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి .ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలి. ద్విచక్ర వాహనంపై ఇద్దరు మించి ప్రయాణించరాదు. పెద్ద వాహనాలు కెపాసిటీ మించి లోడుతో వెళ్లరాదు. ప్రతి వాహనము ఫిట్నెస్ కలిగి ఉండాలి. 18 సంవత్సరాల లోపు వారు వాహనములు నడపరాదు. డ్రింక్ చేసి వాహనము నడపరాదు. . పై నిబంధనలు ప్రతి వ్యక్తి పాటించాలని. ప్రతి మనిషి రక్షణ మా ధ్యేయం అని ,ఎస్ఐ లవ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది కోరుచున్నారు.

# గ్రామాల్లో పర్యటించని ప్రత్యేక అధికారులు

## పెరుగుతున్న సమస్యలు రెండేళ్ల ప్రత్యేక అధికారుల పాలన సేవల లోపంతో గ్రామాల్లో సమస్యలు పెరుగుదల



**కొండాపూర్ మేజర్ న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో రెండు సంవత్సరాల క్రితమే గ్రామాల పరిపాలనను మెరుగుపరచాలనే ఉదేశ్యంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. గ్రామాల్లో ప్రజా సమస్యలు, మౌలిక వసతుల నిర్మాణం, పారిశుధ్యం వంటి అంశాల పర్యవేక్షణ బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించారు. అయితే, ఈ రెండు సంవత్సరాల కాలంలో నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను పర్యటించకపోవడం వల్ల పలు గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.గామాల వైపు కన్నెత్తి చూడని అధికారులపై ప్రజల ఆగ్రహం

ప్రత్యేక అధికారులు సమావేశాలు ఉన్నప్పుడు, ఏదైనా అత్యవసర సమస్య తలెత్తినప్పుడు మాత్రమే గ్రామాల వద్దకు వెళ్లినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎక్కువ మంది అధికారులు తమ కార్యాలయాల్లోనే పనులు కానిస్తున్నారు . రోజు వారి సమస్యలను చెప్పుకునే నాయకత్వం లేకపోవడంతో గ్రామాల్లో పరిపాలన పూర్తిగా నిర్వహించడం లేదని స్థానికులు అంటున్నారుపారిశుధ్యం లోపం డ్రైనేజీ అస్తవ్యస్తం చెత్త సేకరణ నిలిచిపోయిన పరిస్థితేర్పడిందిసరైన పర్యవేక్షణ లేకపోవడంతో:డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందిచెత్త సేకరణ నిలిచిపోయి కొన్ని ప్రాంతాల్లో దుర్వాసన విరజిమ్ముతోందిప్రభుత్వం నుంచి నిధులు రాలేదన్న కారణంతో పనులు నిలిచిపోయిన పరిస్థితిగ్రామపంచాయతీ నిధులు సరిపోవడం లేదంటూ కొన్ని గ్రామాల్లో అధికారులు చేతులు ఎత్తేస్తున్న దృశ్యం కనిపిస్తోంది. నిధులు ఉన్న గ్రామాల్లో అయితే పట్టించుకున్నట్లు కూడా లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయిగామపంచాయతీ కార్యదర్శుల సహకారంతో అందుబాటులో ఉన్న సమస్యలను మాత్రమే పరిష్కరించుకుంటున్నామని స్థానికులు చెబుతున్నారు.పలువురు గ్రామాల్లో ఇదే పరిస్థితి సమస్యలపై చర్య డిమాండ్ మండల పరిధిలోని అనేక గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో సమస్యలు పెరిగిపోతున్నా, అధికారులు పర్యటించకపోవడంతో సమస్యలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయాయి. ప్రత్యేక అధికారులను నియమించిన ఉద్దేశ్యం వృథా అవుతోందన్న విమర్శలే వినిపిస్తున్నాయి.ఉన్నతాధికారులు రంగంలోకి దిగాలని ప్రజల విజ్ఞప్తిప్రజలు స్పష్టంగా కోరుకుంటున్నారు:ప్రత్యేక అధికారులు గ్రామాలలో క్రమం తప్పకుండా పర్యటించాలిప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని వేగంగా చర్యలు తీసుకోవాలిగ్రామాల అభివృద్ధికి సరైన నిధులు విడుదల చేయాలి



## రిపోర్టర్ ప్రతాప్ ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

కర్ణాటక రాష్ట్రంలో రెండు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణఖేడ్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన రిపోర్టర్ ప్రతాప్ తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ప్రతాప్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుని వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట రిపోర్టర్ చోటు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

